


# 2. సామ్రాజ్య వాదం

1. పెట్టుబడి దారీ విధానంలోని అత్యున్నత దశను **సామ్రాజ్యవాదం** అంటారు.
2. "సామ్రాజ్యవాదం పెట్టుబడి దారి విధానానికి అత్యున్నత దశ" అన్నది **లెనిన్** .
3. సామ్రాజ్యవాదానికి ముఖ్యమైన కారణం **పారిశ్రామిక విప్లవం.**
4. వలసల ఏర్పాటులో అగ్రగామి దేశం **ఇంగ్లాండ్.**
5. చీకటి ఖండంగా పిలవబడింది **ఆఫ్రికా.**
6. ఆఫ్రికాను అన్వేషించినది **లివింగ్ స్టన్.**
7. 1840 లో ఆఫ్రికాను అన్వేషించిన మొదటి వ్యక్తి **లివింగ్ స్టన్.**
8. కాంగోను ఆవిష్కరించిన వారు **కామెరూన్.**
9. కాంగో సార్వభౌముడని బిరుదు వహించినది **లియోపోల్డ్ 2.**
10. దక్షిణాఫ్రికాలో స్థిరపడిన డచ్చి వారిని **బోయర్స్** అంటారు.
11. ఇండోనేషియాపై తుది నియంత్రణ సాధించిన దేశము **డచ్/హాలండ్/నెదర్లాండ్.**
12. ఇండోనేషియాను వలస రాజ్యంగా చేసుకొన్నవారు **డచ్చివారు.**
13. బెల్జియం రాజు **రెండవ లియోపోల్డ్.**
14. అబిసీనియా ప్రస్తుత పేరు **ఇథియోపియా.**
15. దక్షిణ రొడీషియా ప్రస్తుత పేరు **జింబాబ్వే.**
16. ఉత్తర రొడీషియా ప్రస్తుత పేరు **జాంబియా.**
17. **ఇస్మాయిల్ పాషా** సూయజ్ కాలువ వాటాలను ఇంగ్లాండుకు అమ్మివేసెను.
18. భారతదేశానికి మొదటగా వచ్చిన యూరోపియన్‌లు **పోర్చుగీసు వారు.**
19. **అపార్థీడ్** అనగా దక్షిణాఫ్రికాలో ఆంగ్లేయులు అనుసరించిన జాతి వెలివిధానం లేదా జాతి వివక్షత.
20. వెనుకబడిన ప్రజలకు నాగరికత నేర్పడాన్ని **శ్వేత జాతి భాద్యత** అంటారు.
21. **ఔట్ లాండర్స్** కు నాయకుడు సిసిల్ రోడ్స్
22. ప్లాసీ యుద్ధం జరిగిన సంవత్సరం **1757.**
23. బక్సార్ యుద్ధం జరిగిన సంవత్సరం **1764.**
24. నల్లమందు యుద్ధం **ఇంగ్లాండ్, చైనా** దేశాలకు మధ్య జరిగింది.
25. మొదటి నల్లమందు యుద్ధం జరిగిన సంవత్సరం **1839–42.**
26. రెండవ నల్లమందు యుద్ధం జరిగిన సంవత్సరం **1857–58.**
27. ట్రాన్స్‌వాల్‌లో స్థిరపడిన ఆంగ్లేయులను **ఔట్ లాండర్స్** అని అంటారు.
28. ట్రాన్స్‌వాల్‌ను బ్రిటిష్ వారు జయించిన సంవత్సరం **1879.**
29. చైనాపై జపాన్ దాడి చేసిన సంవత్సరం **1894–95.**











కామెరూన్



లియోపోల్డ్ 2

## ప్రశ్నలు– జవాబులు

**1. సామ్రాజ్య వాదం అనగానేమి?**

జ. **సామ్రాజ్య వాదం**

1. వలసరాజ్య విస్తరణలో ఏర్పడిన శత్రుత్వాన్ని "సామ్రాజ్యవాదం" అంటారు.
2. యూరప్ దేశాలకు ముడి పదార్థాలు, మార్కెట్లు అవసరమయ్యాయి.
3. ప్రపంచ దేశాల్లో వలసలు స్థాపించదలిచారు.
4. అందువల్ల యూరప్ దేశాలు వలసల స్థాపనలో శత్రుత్వాన్ని పెంచుకొన్నాయి.


ఇస్మాయిల్ పాషా

**2. యూరోపియన్‌లను ఆకర్షించిన ఇండోనేషియా వనరులు ఏవి?**

1. జావా, సుమత్రా, బాలి, సులావెసి, కాలిమంతన్ ద్వీపసముదాయమే ఇండోనేషియా.
2. సంపన్నమైన ప్రాంతాలలో ఇండోనేషియా ఒకటి.
3. సుగంధ ద్రవ్యాల వర్తకం యూరోపియన్‌లను ఆకర్షించింది.

**యూరోపియన్‌లను ఆకర్షించిన ఇండోనేషియా వనరులు:**

1. పంచదార.
2. కాఫీ
3. రబ్బరు
4. రోప్ ఫైబరు
5. పామాలిన్ నూనె
6. చమురు
7. తగరం
8. బాక్సైట్.


సిసిల్ రోడ్స్










K. S. BOOKS BY K. SURESH
9441775926

**3. సామ్రాజ్యవాద రూపాలు, పద్దతులు ఏమిటి?**

జ. **సామ్రాజ్యవాద రూపాలు :**

సామ్రాజ్య వాద రూపాలు ప్రధానంగా మూడు. అవి

I. ఆర్థిక దోపిడీ : బలవంతంగా యూరప్ దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలను ఆక్రమించుకోవడం ఇలాంటిదే.

II. ఆదర్శ ధోరణి : వలస రాజ్యాలు వెనుకబడి ఉన్నాయని, నాగరికత నేర్పడం వారి కర్తవ్యం అని తెలపడం.

III. సాంస్కృతిక ఆధిక్యత : సాంస్కృతికంగా అభివృద్ధి చెందిన తమ నాగరికతను వలస రాజ్యాలలో ప్రవేశ పెట్టడం.



ఆదర్శ దోరణి

**సామ్రాజ్యవాద పద్దతులు :**

1. శాంతి యుతంగా సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడం.
2. సైనిక శక్తి ద్వారా సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడం.
3. ఆర్థిక పరంగా, లంచాలు ఇవ్వడం ద్వారా సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడం.
4. ఒప్పందాలు, సంధులు ద్వారా సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడం.
5. దౌత్య విధానాల ద్వారా సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడం.



**హింసాయుత మార్గాలు**

**4. వలసలు ఏర్పాటుకు/సామ్రాజ్యవాదం తలెత్తటానికి గల కారణాలేవి?**

**సామ్రాజ్యవాదం:**

వలస రాజ్య విస్తరణలో ఏర్పడిన శత్రుత్వాన్ని 'సామ్రాజ్యవాదం' అంటారు.

**సామ్రాజ్యవాదం తలెత్తడానికి గల కారణాలు :**

**I. ముడి పదార్థాల అన్వేషణ :**

యూరప్‌లోని పరిశ్రమలకు ముడిపదార్థాలు అవసరమయ్యాయి. అవి ఆసియా, ఆఫ్రికాలలో లభించేవి. అందువల్ల వలస రాజ్యాల కొరకు సామ్రాజ్యవాదం తలెత్తింది.

**II. మార్కెట్ల కోసం అన్వేషణ :**

యూరప్ దేశాలలో అధిక వస్తు ఉత్పత్తి చేసేవారు. మిగులు ఉత్పత్తి అమ్మకం కోసం మార్కెట్లు అవసరమయ్యాయి.



సైనిక శక్తి ద్వారా సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకోవడం.

**III. రాజకీయ కారణాలు:**

యూరప్ దేశాలకు నౌకా స్థావరాలు, ఇంధనం సమకూర్చే ప్రాంతాలు అవసరమయ్యాయి. వలస రాజ్యాలు సైనిక స్థావరాలుగా ఉపయోగపడేవి.

**IV. జాతిగౌరవం:**

ఇటలీ, జర్మనీలు వలసల వల్లతమ జాతి గౌరవం పెరుగుతుందని భావించాయి.

**V. జనాభా పెరుగుదల:**

జనాభా పెరిగి ప్రజలు ఉద్యోగాల కోసం యూరప్ నుండి వలస వెళ్ళారు.

**VI. క్రైస్తవ మత వ్యాప్తి:**

క్రైస్తవ మతాన్ని ప్రపంచ వ్యాప్తం చేయాలనే కోరిక కూడా కారణమైంది.

**VII. పెట్టుబడులు:**

ఐరోపాలోని పెట్టుబడిదారుల లాభాల కోసం వలసలు అవసరమయ్యాయి.



**థామస్ మోర్**

**5. శ్వేత జాతి బాధ్యత అనగానేమి?**

జ. 1. వెనుకబడిన ఆసియా, ఆఫ్రికా ప్రజలకు నాగరికత నేర్పడం శ్వేత జాతీయుల బాధ్యత అని యూరప్ దేశాలు భావించాయి.

2. సామ్రాజ్య వాద రాజ్యాలు తమ వలసల దోపిడీ విధానాన్ని కప్పి పుచ్చుకోవడానికి శ్వేత జాతి బాధ్యత అనే సాకును ప్రచారం చేసుకున్నాయి.




**6. నల్లమందు యుద్ధాన్ని గూర్చి వివరించండి?**

జ. **నల్లమందు యుద్ధం**

1. 18వ శతాబ్దంలో భారతదేశంలో నల్లమందు బాగా పండేది.
2. బ్రిటీష్ వారు నల్లమందును చైనాకు దొంగతనంగా రవాణా చేసి అమ్మేవారు.
3. ప్రజారోగ్యం దృష్ట్యా నల్లమందు దిగుమతిని చైనా నిషేధించింది.
4. 1837లో చైనా అక్రమంగా రవాణా అవుతున్న నల్లమందును నాశనం చేసింది.
5. దీని ఫలితంగా 1839–42, 1857–58లలో చైనా, ఇంగ్లాండ్‌ల మధ్య యుద్ధాలు జరిగాయి.
6. రెండవ నల్లమందు యుద్ధంలో చైనా ఓడి పోయింది.
7. చైనా తప్పనిసరిగా ఇంగ్లాండుతో టియాంట్సియాన్ సంధి చేసుకుంది.
8. ఈ సంధి ప్రకారం చైనా నల్లమందు వర్తకాన్ని గుర్తించవలసి వచ్చింది.

K. S. BOOKS BY K. SURESH - 9441775926



**నల్లమందు యుద్ధం**